**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.17-10-2013న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.**

1/211 - విజయవాడ నగరపాలక సంస్థ మంచినీటి సరఫరా ఛార్జీలు ట్యాప్ రేటు, మీటరు రేటు పద్ధతిపై గలవి మరియు డ్రైనేజి ఛార్జీలు ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా ప్రతి 2 నెలలకు ఒకసారి డిమాండు తయారుచేసి ఇచ్చుటకు మరియు పన్నుల వసూలు చేయుటకు సర్కిల్-3 పరిధిలో థర్డ్ పార్టీ, ఏజెన్సీ ఏర్పాటు చేయుటకు టెండర్లు పిలువగా ఈ క్రింది విధముగా బిడ్లు వచ్చియున్నవి.

1. మెస్సర్స్ భవానీ & కంపెనీ, హైదరాబాదు, 7.31%.
2. మెస్సర్స్ కుమార్ ఎలక్ట్రికల్ వర్క్స్, హైదరాబాదు, 7.45%.

పై బిడ్డర్లలో తక్కువ టెండరుదారుడైన మెస్సర్స్ భవానీ & కంపెనీ, హైదరాబాదు 7.31% కమీషన్ వారికి చెల్లించుటకు టెండరు దాఖలుచేసియున్నారు. మరియు సర్వీసు ట్యాక్సు అదనము అందుపై సి.ఇ. గారి ఆదేశానుసారము సంప్రదింపులు జరుపగా, వసూలు చేసిన మొత్తముపై 7.22 శాతమునకు చేయుటకు అంగీకరించియున్నారు. మరియు సర్వీసు ట్యాక్స్ అదనము.

తదుపరి సదరు పై టెండర్లు ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Rt.No.925 MA., dt.05-06-2013న పరిశీలించుటకు ఉంచడమైనది. టెండర్లు క్షుణ్ణముగా పరిశీలించిన పిదప 4వ సారి పిలిచినందున మరియు తక్కువ కమీషన్ కోరిన సంస్థ వారికి ఇచ్చుటకు సిఫారసు చేసియున్నారు. తదుపరి ది.14-09-2013 C.R. No.204 ద్వారా ప్రభుత్వము వారికి టెండరు ఆమోదము నిమిత్తము సమర్పించడమైనది.

తదుపరి అందిన ది.16-07-2013 నాటి ఆంధ్రప్రదేశ్ రాజ పత్రము నందు ముద్రించిన విజయవాడ నగరపాలక సంస్థ Act 1981 నందు సవరణలను అనుసరించి రూ.200.00 లక్షల వరకు కాంట్రాక్టు ఆమోదమునకు కౌన్సిల్ వారికి అధికారము ఇవ్వబడినది.

కావున సర్కిల్-3 పరిధిలో మెస్సర్స్ భవానీ & కంపెనీ, హైదరాబాదు వారికి వారు వసూలు చేసిన మొత్తములో కమీషను శాతము 7.22 చెల్లించుటకు మరియు సర్వీసు ట్యాక్ట్ అమలులో వున్న రేటు ప్రకారము వినియోగదారుని నుండి వసూలు చేసుకొను పనిని అప్పగించుటకు ఆమోదకు కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc.E6-123772/2012).

2/212 - విజయవాడ నగరపాలక సంస్థ డా. కె.ఎల్. రావు హెడ్ వాటర్ వర్క్సు, రామలింగేశ్వర నగర్ హెడ్ వాటర్ వర్క్సు (10 యం.జి.డి. ప్లాంటు) 59 రిజర్వాయర్లు మరియు బూస్టర్ పంపు సెట్లు దగ్గర SCADA సిస్టమ్‌ను జె.యన్.యు.ఆర్.యం. పథకంలో భాగంగా రూ.3.00 కోట్లతో ఏర్పాటుచేసి గత 3 సంవత్సరములుగా SCADA ను M/s.ఎఫ్ ట్రానిక్స్ సిస్టమ్స్ (ప్రైవేటు) లిమిటెడ్, విజయవాడ వారిచే నిర్వహించుట జరిగినది. వారి నిర్వహణ కాల పరిమితి ది.31-07-2013తో ముగిసినది.

మంచినీటి సరఫరాలో SCADA సిస్టమ్ మన రాష్ట్రములోనే మొదటిగా విజయవాడ నగరపాలక సంస్థలో ఏర్పాటు చేసి విజయవంతముగా గత 3 సంవత్సరములుగా నిర్వహించుట జరిగినది. ఈ పద్ధతి వలన హెడ్ వాటర్ వర్క్సులోని కంట్రోల్ రూమ్ నుండి ఆన్ లైన్ ద్వారా నగరములోని మంచినీటి సరఫరా పర్యవేక్షించుటకు, మంచినీటి వృధాను నివారించుటకు మరియు ఆన్ లైన్‌లో క్లోరినేషన్ పరిశీలించుటకు వీలు కలుగుచున్నది. విపత్తు సమయములలో మంచినీటి సరఫరా నిర్వహణకు ఈ పద్ధతి చాలా బాగా ఉపయోగపడినది. కావున SCADA సిస్టమ్ నిర్వహణను కొనసాగించవలసిన ఆవశ్యకత వున్నది.

అందుపై SCADA సిస్టమ్‌ను 3 సంవత్సరముల కాలమునకు నిర్వహించుటకు నిర్వహణా ఛార్జీలు నిమిత్తము తయారు చేసిన అంచనా మొత్తము రూ.1,26,00,000/- (ఒక కోటి ఇరువది ఆరు లక్షలు) లకు పరిపాలన మంజూరు కొరకు మరియు ఈ పని ఖర్చును 2013-2014 బడ్జెట్ 57వ పేజీలో వాటర్ సప్లై నిర్వహణ నిమిత్తము కేటాయించిన రూ.4.00 కోట్ల మున్సిపల్ నిధుల నుండి చేపట్టుటకు రాష్ట్ర ప్రభుత్వము నుండి ఆమోదము కోరుటకు వ్రాసిన ప్రియాంబులును కౌన్సిల్ వారి ఆమోదం కోరడమైనది.

(ఆర్.సి.ఇ6-142657/2013)

3/213 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధి నందు JNNURM Transitional Phase పథకము క్రింద గుణదల రైల్వే క్రాసింగ్ వద్ద ROB మరియు అప్రోచ్ రోడ్డు నిర్మాణము, సింగ్‌నగర్, వాంబే కాలనీ వద్ద ROB నిర్మాణము మరియు మధురానగర్ రైల్వే క్రాసింగ్ వద్ద RUB నిర్మాణపు పథకము చేపట్టుటకు ప్రాథమిక అంచనా వ్యయం రూ.110.00 కోట్లకుగాను ప్రతిపాదనలు పంపించవలసినదిగా గౌరవ ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్ వారి అధ్యక్షతన ది.02.09.2013న జరిగిన SLSC సమావేశము నందు రికార్డు చేయబడినది.

తదనుగుణముగా C.R. No.201, Dt.05-09-2013 నందు ప్రాజెక్టు చేపట్టుటకు కౌన్సిల్‌చే ఆమోదించబడినది.

సదరు ప్రతిపాదనలకు Detailed Project Report తయారుచేసి కేంద్ర ప్రభుత్వ మంజూరుకు పంపవలసియున్నది. అట్టి DPR తయారు చేయు నిమిత్తము కన్సల్‌టెంట్‌ను నియమించుటకు ఇ.ఓ.ఐ. పద్ధతిపై టెండరు పిలవడమైనది. సదరు కన్సల్‌టెంట్ వ్యయము ప్రాజెక్ట్ మంజూరు పిదప కేంద్ర ప్రభుత్వము ద్వారా రీఎంబర్స్‌మెంటు పొందుటకు అవకాశము గలదు.

సదరు టెండరు నందు ఈ క్రింద తెలిపిన సంస్థలు టెండర్లు దాఖలు చేసియున్నారు.

1. M/s. STUP Consultant, Chennai
2. M/s.SSK Infra, Khammam

సాంకేతికముగా, M/s. STUP Consultant, Chennai వారు మాత్రమే అర్హత పొందియున్నారు. వారి టెండరు విలువ రూ.107.77 లక్షలుగా దాఖలు చేసియున్నారు. సదరు టెండరుపై సంప్రదింపులు జరుపగా, రూ.101.41 లక్షలకు (13.50% సర్వీసు ట్యాక్సుతో కలిపి) అంగీకరించినారు.

సదరు టెండరును గవర్నమెంటు ఉత్తర్వులు జి.ఓ.ఆర్.టి. నెం.925 ఎం.ఏ, తేది.05-06-2013 ద్వారా ఏర్పాటు చేయబడిన టెండరు కమీటి ముందు ది.09-07-2013 న ఉంచడమైనది. టెండరు కమిటీ వారు క్షుణ్ణముగా పరిశీలించి, టెండరు ఆమోదము కొరకు సిఫార్సు చేయడమైనది.

తదుపరి C.R. No.202, Dt.05-09-2013 టెండరు కమిటీ సిఫార్సు చేసిన టెండరును ప్రభుత్వము వారి ఆమోదము కొరకు కౌన్సిల్ తిరస్కరించడమైనది. తదుపరి ది.16-07-2013 నాటి ఆంధ్రప్రదేశ్ రాజపత్రము నందు ముద్రించిన విజయవాడ నగరపాలక సంస్థ Act 1981 నందు సవరణలను అనుసరించి రూ.200.00 లక్షల వరకు పని మంజూరు అధికారము కౌన్సిల్ వారికి ఇవ్వబడినది.

కావున సదరు DPR తయారు చేయుటకు కన్సల్టెన్సీ ఛార్జీలు నిమిత్తము రూ.102.00 లక్షలకు పరిపాలనా ఆమోదము కొరకు మరియు DPR తయారు చేయు పనిని M/s. STUP Consultant, Chennai వారికి అప్పగించుటకు ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది. (Rc.EE4-24844/2004)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు:- అందరు అధికారులకు,
,, కమీషనరు గారికి,
,, నోటీసు బోర్డునకు.

**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.18-10-2013న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశము.**

1/214 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో రవాణా వ్యవస్థ అభివృద్ధి పరచుటకుగాను గుణదల మరియు వాంబే కాలనీల వద్ద ROB నిర్మాణము మరియు మధురానగర్ వద్ద RUB నిర్మాణండు తలపెట్టడమైనది. సదరు ప్రతిపాదనలు రూ.110.00 కోట్ల ప్రాథమిక అంచనాగా JNNURM Transitional Phase ప్రాజెక్ట్ నిధులతో చేపట్టుటకు గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారిచే ది.02-09-2013 నాటి JNNURM స్టేట్ లెవెల్ శాంక్షనింగ్ కమిటీ (SLSC) నందు మంజూరు చేయబడినది. ఈ పథకము చేపట్టుటకు కౌన్సిల్ వారు సి.ఆర్. నెం.201, ది.05-09-2013 నందు ఆమోదించినారు. కాగా గుణదల వద్ద ప్రతిపాదించిన ROB మరియు మధురా నగర్ వద్దప్రతిపాదించిన RUBలు అచ్చట వున్న రైల్వే లెవెల్ క్రాసింగ్‌లకు ప్రత్యామ్నాయం. కావున, దక్షిణ మధ్య రైల్వే వారిచే 50% "Cost Sharing" పద్ధతిన చేపట్టుటకు అవకాశము కలదు. ఈ ప్రతిపాదనలు రైల్వే శాఖకు పంపుటకై సదరు రైల్వే లెవెల్ క్రాసింగ్‌లను మూసి వేయుటకు ప్రభుత్వము వారి ద్వారా విజయవాడ నగరపాలక సంస్థ వారి అంగీకార పత్రము ఇవ్వవలసియున్నది. సదరు అంగీకార పత్రము నందు ఈ క్రింది నిబంధనలు కలవు.

1. ROB / RUB నిర్మాణములు పూర్తి అయిన తదుపరి గుణదల వద్ద ఉన్న ఎల్.సి. నెం.316 మరియు మధురానగర్ వద్ద ఉన్న ఎల్.సి. నెం.314A లను శాశ్వతముగా మూసివేయవలెను.
2. ROB / RUB లు వినియోగమునకు వచ్చిన తదుపరి ఎల్.సి. నెం.316 మరియు ఎల్.సి. నెం.314A లు శాశ్వతముగా మూసివేయకపోయిననూ లేదా రైల్వే వారి సొంత నిర్ణయముతో కాకుండా మరియే ఇతర కారణముల వలనైననూ మూసివేయబడిన రైల్వే లెవెల్ క్రాసింగ్‌లు పున:రుద్ధరించవలసివచ్చిననూ, సదరు ROB / RUB నిర్మాణ వ్యయమును విజయవాడ నగరపాలక సంస్థ వారు రైల్వే వారికి చెల్లించవలెను.

కావున పై రెండు నిబంధనలు ఆమోదించుచూ, సదరు రెండు రైల్వే లెవెల్ క్రాసింగ్‌లకు సంబంధించిన అంగీకార పత్రములు ప్రభుత్వము ద్వారా రైల్వే శాఖకు పంపుట కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది. (ఆర్.సి.ఇ4 - 24844 / 04)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
కలెక్టరు, కృష్ణా వారికి.
నకలు:- అందరు అధికారులకు,
,, కమీషనరు గారికి,
,, నోటీసు బోర్డునకు.

**పు ర ప రి పా ల నా  శా ఖ**

<table>
<tr><td>శ్రీ టి.రామ్‌గోపాల్,<br>సెక్రటరీ ఇన్‌చార్జి మరియు<br>సూపరింటెండెంటు,<br>నగరపాలక సంస్థ, విజయవాడ.</td><td>టు<br>మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,<br>నగరపాలక సంస్థ, విజయవాడ<br>మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి</td></tr>
</table>

ఆర్యా,

విషయము :- సమావేశములు - కౌన్సిల్ సమావేశములు - తీర్మానములు - పంపుట - గురించి.

-:-

ది.17-10-2013 మరియు ది.18-10-2013న జరిగిన కౌన్సిల్ సమావేశపు తీర్మానములు ఇందుతో పంపడమైనది.

భ వ దీ య,

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు
,, కమీషనరు గారికి.

సెక్రటరీ ఇన్‌చార్జి.

## ది.17-10-2013న జరిగిన కౌన్సిల్ సమావేశపు తీర్మానములు

| | |
|---|---|
| 1/211 నుండి 3/213 వరకు | ఆమోదించడమైనది. |

## ది.18-10-2013న జరిగిన కౌన్సిల్ సమావేశపు తీర్మానము

| | |
|---|---|
| 1/214 | ఆఫీసు సూచన ఆమోదించడమైనది. |

<table>
<tr><td>సం./- టి. రామ్‌గోపాల్,<br>సెక్రటరీ ఇన్‌ఛార్జి మరియు<br>సూపరింటెండెంటు,<br>నగరపాలక సంస్థ, విజయవాడ.</td><td>సం./- ఎం. రఘునందన రావు,<br>ప్రత్యేక అధికారి,<br>విజయవాడ నగరపాలక సంస్థ<br>మరియు జిల్లా కలెక్టరు, కృష్ణా.</td></tr>
</table>

// నకలు //